క్లుప్తంగా

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డైరెక్టర్లు వోలం రమేశ్, చిదురాల వసంతరావులను, చాంబర్ ఆఫ్ కామర్స్ కేసముద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు, గ్రేడ్–3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం ప్రభుకిరణ్, వ్యాపారులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి



బయ్యారం: ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్న టీయూసీఐలో ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం పిలుపునిచ్చారు. బయ్యారంలోని మాస్‌లైన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలీన సభ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు యాకయ్య, లచ్చయ్య, ధనుంజయ, రమేశ్, పూర్ణ, వెంకన్న, కృష్ణ, జానీ పాల్గొన్నారు.

ఘన నివాళి

మరిపెడ రూరల్: మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నరేష్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు గాదె అశోక్ రెడ్డి, గంట్ల రంగారెడ్డి, గంట్ల సుధాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, మల్లు ఉపేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు జాతీయ అవార్డు



గూడూరు: మండలంలో గెజిటెడ్ హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన పి.గాంగూనాయక్ ఈనెల 5వ తేదీన తిరుపతి వేంకటేశ్వరస్వామి సన్నిధిలోని గందమనేని శివయ్య కృష్ణారెడ్డి భవనంలో బహుజన సాహిత్య అకాడమి నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో జాతీయ అవార్డు అందుకున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

డోర్నకల్: మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి కోరారు. డాక్టర్ డేవిడ్ వి.ఏలియా ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో డీటీ వీరన్న, ఎస్బీఐ మేనేజర్ సుధాకర్, శైలజ, బి.వీరన్న, జోసెఫ్ రివార్డ్, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిలగడ ప్రసాద్(37) టాటా ఏస్ వాహన డ్రైవర్‌గా, భార్య అచ్చమ్మ వ్యవసాయ కూలి పనులు చేస్తుంది. వీరికి కుమార్తెతోపాటు వికలాంగుడైన కుమారుడు ఉన్నారు. ప్రసాద్ మద్యానికి బానిస కాగా ఈ విషయంపై భార్యాభర్తల మధ్య గొడవ జరగగా మనస్తాపానికి గురైన ప్రసాద్ సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని చనిపోయాడు. కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పూర్వవిద్యార్థుల సమావేశం



కేసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో 1997–98 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం సమావేశమయ్యారు. ఈమేరకు ఇటీవల పూర్వవిద్యార్థుల సమ్మేళంలో దిగిన ఫొటోఫ్రేమ్‌లను బాల్యమిత్రుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ 131 మందికి మిత్రులకు అందజేశాడు. కార్యక్రమంలో శాగంటి రాములు, వెంకట్‌ఖన్నా, గొట్టం లక్ష్మణ్, అల్లీ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఒకే గ్రామంలో 8మందికి..

● డీఎస్సీ ఫలితాల్లో పలువురికి ఉద్యోగాలు

నర్సింహులపేట: ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన డీఎస్సీ–2024 మెరిట్ జాబితాలో నర్సింహులపేట చెందిన తొమ్మిది మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. సమ్మెట ప్రభాకర్(ఎస్‌ఏ) బయాలజీ, లింగాల మమత(ఎస్‌ఏ) తెలుగు, దోమల యాకస్వామి(ఎల్‌పీ) తెలుగు, మల్లం కవిత(ఎల్‌పీ) తెలుగు, సుంకరి రవి(పీఈటీ), ఎస్జీటీలుగా పోచారం వీరేందర్, బొగి వెంకటేష్, బొగి యామిని, ఎరనాగి తేజశ్విని ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

మరిపెడ రూరల్: ఇటీవల ప్రభుత్వ ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఏడుగురు ఎస్జీటీ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారు. ఒకే ఇంటి నుంచి భార్యాభర్తలు రాంపెల్లి శ్రావణ్‌కుమార్, చైతన్య ఉండగా, మేకల సునీత, దుబ్బాక స్వప్న, కృష్ణవేణి, ఈరగాని రంజిత్, బోర రోషకృష్ణ ఉద్యోగాలు సాధించిన వారిలో ఉన్నారు.

తొర్రూరు/తొర్రూరు రూరల్: మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన 8 మంది ఉపాధ్యాయ కొలువులు సాధించారు. గ్రామానికి చెందిన కోట తేజస్విని, వల్లపు స్రవంతి, పొత్కునూరి వినోద్, కూరపాటి అనిత, మాచర్ల మమత, గుండ్ల మురళీ, కలువల అనూష, అనెబత్తుల సందీప్‌లు ఎస్జీటీ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారు. వీరిలో పోలీసు దంపతులు గుండ్ల మురళీ, అనూషలు ఉపాధ్యాయ కొలువులు సాధించడం విశేషం. వీరిని గ్రామస్తులు అభినందించారు.

ఒకే గ్రామంలో ముగ్గురికి..

పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు సతీష్ ర్యాంకు (407), ఈదురు యాకయ్య ర్యాంకు (414) చిదిరాల రమ్యశ్రీ ర్యాంకు (132) ఉపాధ్యాయ కొలువులు దక్కించుకున్నారు.

జిల్లాలో భర్తీ అయిన పోస్టుల వివరాలు			
సబ్జెక్ట్	పోస్టులసంఖ్య	భర్తీ చేసినవి	బ్యాక్‌లాగ్
ఎస్‌ఏ ఇంగ్లిష్	7	7	0
ఎస్‌ఏ బయోసైన్స్	18	17	1
ఎస్‌ఏ మ్యాథ్స్	11	10	1
ఎస్‌ఏ ఫిజిక్స్	03	03	0
ఎస్‌ఏ సోషల్	21	21	0
ఎస్‌ఏ తెలుగు	6	6	0
ఎస్‌ఏ హిందీ	03	03	0
ఎస్‌ఏ పీడీ	02	02	0
పీఈటీ	02	02	0
ఎల్‌పీ తెలుగు	14	14	0
ఎల్‌పీ హిందీ	05	05	0
ఎస్జీటీ తెలుగు	263	256	7
ఎస్జీటీ ఉర్దూ	01	01	0
ఎస్జీటీప్రత్యేకవిద్య	20	15	5
మొత్తం	376	362	14



కొలువు సాధించిన దంపతులు



ధరావత్ రంజిత్



బొగి యామిని



యమున



మమత



ప్రభాకర్



శ్రావణ్‌కుమార్



సతీశ్



షాహెదాబేగం

తండ్రి కలను సాకారం చేసిన కూతురు

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు జున్నూరు కుమారస్వామి కూతురు యమున భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించింది.

కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయుడిగా..

బయ్యారం: బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ధరావత్ రంజిత్ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. మంగళవారం ప్రకటించిన ఉపాధ్యాయ నియామకంలో భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలానికి చెందిన రంజిత్ ఎస్టీటీ విభాగంలో ఓపెన్‌కేటగిరిలో 10వ స్థానం సాధించాడు. వీరిని పలువురు అభినందించారు.

తొలి ప్రయత్నంలోనే...

కురవి: మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన షాహెదాబేగం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో టీజీటీ హిందీ పండిట్ ఉద్యోగం సాధించి విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో డీఎస్సీలో ఎస్‌ఏ హిందీలో ఉద్యోగం సాధించింది.

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం

● ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.20.85లక్షల విలువ గల చెక్కులను అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అండగా ఉంటుందని, ఆస్పత్రుల్లో వైద్యం కోసం చేసిన ఖర్చులో నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరంలాంటిదని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, చిట్టెం వెంకన్న, నాయిని సత్యపాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, వీరన్న, రమేశ్, శేఖర్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యంపై ఆందోళన



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని కంకరబోర్డు ఎస్వీ అపార్ట్‌మెంట్‌లోని అగ్ని ప్రమాదం జరిగిన విషయంలో అగ్నిమాపక వాహన యంత్రం మొరాయించగా సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి మాట్లాడుతూ.. అగ్నిమాపక వాహనంలోని నీరు సరఫరా చేసే యంత్రం మూడు నెలల క్రితమే పాడైపోగా అగ్నిమాపక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాలం చెల్లిన యంత్రాన్ని తీసుకువచ్చి మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నం చేసినా నీరు రాకపోవడం ద్వారా మంటలు ఎగిసిపడడం జరిగిందన్నారు. అగ్నిమాపక శాఖ అధికారుల నిర్లక్ష్యం ద్వారా భారీ ఆస్తినష్టం సంభవించిందని, ఎమ్మెల్యే మురళీనాయక్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వివరించారు. కొత్త వాహనం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆందోళన కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, స్థానికులు పుల్లఖండం రమేష్, గాదం శ్యాంప్రసాద్, బాచిరెడ్డి, నరేష్ రెడ్డి, రోషన్, వీరారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

రూ.100కోట్లతో అభివృద్ధి పనులు



సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రంగౌడ్, వెంకటరెడ్డి

కురవి: డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ కృషితో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని వివిధ గ్రామాల్లో రూ.100కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ బతుకమ్మ చీరలెక్కడ అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ బాదావత్ రామునాయక్, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, బండి లక్ష్మారెడ్డి, గొల్లపల్లి రజనీకాంత్, ఇస్లావత్ సుధాకర్, రాజేందర్‌కుమార్, బాలగాని శ్రీనివాస్, అవిరె మోహన్‌రావు, దైద భద్రయ్య, మిర్యాల లక్ష్మయ్య పాల్గొన్నారు.

వర్గీకరణ లేకుండా ఉద్యోగాల భర్తీ



మాట్లాడుతున్న జినక స్వామి

చిన్నగూడూరు: ఎస్సీ వర్గీకరణ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జినక స్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ మీద మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డికి రాబోయే రోజుల్లో మాదిగలు తగిన బుద్ధి చెప్తారన్నారు. నేడు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నల్లజెండాలతో నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు, మాదిగ విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, శ్రావణ్, సురేష్, భిక్షపతి, నరేష్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి స్థానం

డోర్నకల్/గూడూరు/కురవి/మరిపెడ రూరల్/తొర్రూరు/కేసముద్రం/నెల్లికుదురు: పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో మండలానికి చెందిన డీఎస్ వినోద్‌కుమార్, రమేష్, బద్రినాథ్, రుక్మాంగదర రావు ఎన్నికయ్యారు. గూడూరు మండలం నుంచి రాసమల్ల లక్షపతి, చింత బాలయ్య, పానక విజయ్‌భాస్కర్, నమ్మల్వార్ ఎన్నికయ్యారు. కురవి మండలంలోని బలపాల జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు వెంపటి సీతారాములు అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. మరిపెడ నుంచి అధ్యక్షులుగా కుడితి ఉపేందర్‌రెడ్డి, దోమల లింగయ్య, బయగాని రామ్మోహన్, ఉపాధ్యక్షులుగా అబ్బూరి సునీల్‌కుమార్, రాయిపెల్లి యాకయ్య, రాష్ట్ర కార్యదర్శిగా బి.దత్తప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొర్రూరు నుంచి అధ్యక్షులుగా దుబ్బాక శ్రీధర్‌రెడ్డి, మద్ది లింగమూర్తి, ధరావత్ శంకర్‌నాయక్, వెంకటకరుణాకర్‌రెడ్డి, కార్యదర్శిగా అక్కిరెడ్డి జయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాయిపల్లి యాకయ్యలు ఎన్నికయ్యారు. కేసముద్రం నుంచి అధ్యక్షులుగా రాపోలు యాకయ్య, బండారు నరేందర్, కోట కనకయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దాసరి వీరభద్రయ్య, కొలిశెట్టి భాస్కర్, కల్లూరి శ్రీనివాస్, దేశబోయిన వెంకన్న, మేకల సురేష్, రాష్ట్ర కార్యదర్శిగా ఏదునూరి అశోక్ ఎన్నికయ్యారు. నెల్లికుదురు మండలం నుంచి అధ్యక్షులుగా బానోతు లక్ష్మన్, శేషుబాబు, బొమ్మరాతి సాయిలు, ఉపాధ్యక్షులుగా సోమయ్య, రామ్మోహన్‌రెడ్డి, కార్యదర్శులుగా జనార్దన్, దేవన్న ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో బతుకమ్మ వేడుకలు



మరిపెడ: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ మురళీధర్, సిబ్బంది

నెహ్రూసెంటర్/మరిపెడ/తొర్రూరు: జిల్లా కేంద్రంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడో రోజు బతుకమ్మ వేడుకలను మంగళవారం నిర్వహించారు. మహిళా వైద్యాధికారులు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి పీహెచ్‌సీలో ఏర్పాటు చేసి సంబురాలు జరుపుకున్నారు. వేడుకల్లో డీఎంహెచ్‌ఓ డాక్టర్ మురళీధర్ పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పూల పండుగ గొప్పదన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు విజయ్‌కుమార్, శివ, ఒబిలిశెట్టి రామకృష్ణ, జిల్లా పారామెడికల్ ఆఫీసర్ రవీందర్, ఇన్‌చార్జ్ డీపీహెచ్‌ఎం మంగమ్మ పాల్గొన్నారు.

మండల పరిషత్‌లో..

గూడూరు: మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉద్యోగులు బతుకమ్మ ఆట ఆడారు. ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, ఉద్యోగులు పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం



మాట్లాడుతున్న సూర్నపు సోమయ్య

మహబూబాబాద్ అర్బన్: ప్రజాకార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎంను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి శాఖ సభ మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య హాజరై మాట్లాడుతూ.. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఉద్యోగుల కల్పనలో విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను విక్రయిస్తు కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని, ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈసభలో సమ్మెట రాజమౌళి, హేమానాయక్, సైదులు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, రామకృష్ణ, వెంటమ్మ పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

కేసముద్రం: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హరిహరగార్డెన్‌లో నిర్వహించిన ఐద్వా మండల మహాసభలో ఆమె మాట్లాడారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ముందుగా ఐద్వా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు పొన్నాల జ్యోతి, అల్పుగొండ సావిత్రను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేకల నాగమణి, లక్ష్మీ, కవిత, జ్యోతి, సాలమ్మ, కవిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రమీల

దుర్గాదేవికి ఘనంగా పూజలు



గూడూరు: మహాలక్ష్మి రూపంలో దర్శనమిస్తున్న దుర్గాదేవి



తొర్రూరు రూరల్: వెంకటాపురంలో



మహబూబాబాద్ రూరల్: మహేశ్వరి భవనంలో అమ్మవారు..

మహబూబాబాద్ రూరల్: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారు మంగళవారం గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

గూడూరు: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం దుర్గాదేవి మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

తొర్రూరు రూరల్: హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆరోగ్యం బాగుపడాలని కోరుతూ మండలంలోని వెంకటాపురంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు.

జాబ్‌మేళాకు తరలిన యువత



కురవి: సీరోలు, కురవి పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల నుంచి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జాబ్‌మేళా కార్యక్రమానికి యువతీ, యువకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కురవి, సీరోలు ఎస్సైలు గంద్రాతి సతీష్, సీహెచ్.నగేష్ వారం రోజుల నుంచి అన్ని గ్రామాల్లో ఉన్న యువతీ, యువకులకు అవగాహన కల్పించారు.

బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడికి పితృవియోగం

గార్ల: బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాజుల గణేష్ తండ్రి గాజుల రాజన్న(68) మంగళవారం మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, కందునూరి శ్రీనివాసవరావు, రాధాకృష్ణ, బుడిగ మురళీ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

చర్చలు వాయిదా

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం కూలీరేట్లపై జరిగిన చర్చలు ఈనెల 17వ తేదీకి వాయిదా వేశారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సమక్షంలో చర్చలు జరిపారు. రేట్ల పెంపుపై ఇరుపక్షాలు సయోధ్యకు రాకపోవడంతో చర్చలను వాయిదా వేసినట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు



మహబూబాబాద్ రూరల్: స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామివారి దేవాలయంలో కొనసాగుతున్న తృతీయ సంవత్సర శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం ఆరో రోజు రాహుకాల ప్రదోష పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ తాటిపాముల శివకృష్ణశర్మ మహిళా భక్తులతో రాహుకాల ప్రదోష పూజలు జరిపించారు.

ఉత్సవ విగ్రహం ఊరేగింపు

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో కొలువై ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ మంగళవారం గ్రామస్తులు ఎడ్లబండ్లు, వాహనాలు ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 9రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

కురవి: రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాజన్న, రమేశ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అన్నదానం

నెల్లికుదురు: మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద మండల కేంద్రానికి చెందిన వల్లపు నాగరాజు కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో ప్రతిష్ఠించిన దుర్గామాతా సన్నిధిలో మంగళవారం మహాఅన్నదానం నిర్వహించారు.

మోదీ సుపరిపాలనకు నిదర్శనం



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

తొర్రూరు: హరియాణా లో బీజేపీ గెలుపొందడం ప్రధాని మోదీ సుపరిపాలనకు నిదర్శనమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. హర్యానా ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు ప్రజలు విశ్వసించలేదన్నారు. అన్ని రాష్ట్రాల్లో పార్టీ విస్తరించిందన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు రంగు రాములు, రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, రాంబాబులు పాల్గొన్నారు.